1. నరరూపుఁ బూని [1]ఘోర – నరకుల రారమ్మని – దురితముఁ బాపు దొడ్డ – దొరయౌ మరియా వరపుత్రుఁడు = [2]కర మరు దగు క – ల్వరి గిరి దరి [3]కరి – గి [4]రయంబున ప్రభు – కరుణను గనరే ॥వినరే॥
2. ఆనందమైన మోక్ష – మందరి కియ్య [5]దీక్ష – బూని తనమేని సిలువ – మ్రాను నఁటచి మృతిఁ బొందెను = దీన దయా పరుఁ – డైన మహాత్ముఁడు – జానుగ – యాగము సలిపిన తెరంగిది ॥వినరే॥
3. [6]పొందుఁ గోరిన వారి – [7]విందా పరమోపకారి – యెంద రెందరిఁ బరమా – నందపద మొందఁగఁ జేసెను = అందమునన్ దన – [8]బొంది సురక్తము – జిందెను భక్తుల – డెందము గుందఁగ ॥వినరే॥
4. ఇల మాయావాదుల మాని – యితఁడే సద్గురు డని – తలపోసి చూచి మతి ని – శ్చల భక్తిని గొలిచిన వారికి=నిల జనులకు [9]గలు–ములనలరెడు ధని–కుల కందని సుఖ – ములు మరి యొసఁగును ॥వినరే॥
5. దురితము లణఁప వచ్చి – మరణమై తిరిగి లేచి – నిరత మోక్షానంద సుం–దర మందిరమున కరుదుగఁ [10]జనె = [11]బిరబిర మన మం – దర మా కరుణా – [12]శరనిధి [13]చరణ మె – శరణని పోదము ॥వినరే॥

– పురుషోత్తమ చౌధరి

## 105 గొల్లల గానము

రా – ఆనందభైరవి తా – త్రిపుట

రారె గొల్లవారలారా – నేటి – రాత్రి బేత్లెహేము నూర = జేరి మోక్షదూత – కోరి దెల్పెను క్రీస్తు – వారి జాడకన్ను – లారా జూతము వేగ ॥రారె॥

1. పుట్టు చావులు లేనివాడఁట – పసుల తొట్టిలోపలఁ బుట్టెనేడఁట = ఎట్టి వారలను జే – పట్టి పాపము లూడఁ – గొట్టి మోక్షపుత్రోవఁ – బెట్టు వాడట వేగ ॥రారె॥
2. బహుకాలమాయెను వింటిమి – నేడు – మహికివచ్చుట కనుగొంటిమి = విహితముతోడ – సేవించి వత్తము మోక్ష – మహితుని [14]గని దుఃఖ – రహితులమవుదము. ॥రారె॥

---

[1]భయంకరులగు. [2]మిక్కిలి ఆశ్చర్యకరమైన. [3]వెళ్లి. [4]త్వరగ. [5]శ్రద్ధతో. [6] సహవాసము. [7]బంధువు. [8]శరీరము యొక్క. [9]సంపదలతో నొప్పుచున్న. [10]వెళ్లెను. [11]త్వరగ. [12]సముద్రము. [13]పాపమే. [14]మోక్షమందు పూజ్యుని.



## 106 దూత మరియను దర్శించుట

రా – ఆనందభైరవి తా – త్రిపుట

వచ్చిగాబ్రియేలు పల్కెను – మరియ – [1]మచ్చకంటిడెంద [2]ముల్కెను = హెచ్చైన శుభముల – [3]నెనలేని కృప దేవుఁ డిచ్చి [4]యింతులలోని – న్నెచ్చు జేయునటంచు ॥వచ్చి॥

1. భయ మాత్మలో వీడు కన్యకా – నీవు – దయబొంది యున్నావు ధన్యగా = [5]రయముగ నిదిగోగ – ర్భముఁ దాల్చెదవు [6]పుత్రో – దయమౌ యేసను పేర – తని కిడు మంచును ॥వచ్చి॥
2. అతఁడెన్నఁబడును మహాత్ముడై – సర్వో – న్నతుఁడైన దైవకుమారుఁడై = హిత మొప్పు దేవుండు – న్నతిఁ జేసి దావీదు – [7]వితత సింహాసన – మతని కిచ్చునంచు ॥వచ్చి॥
3. ఘనతరుఁడగు వాని రాజ్యము – అంత – మొనగూడ దది నిత్యపూజ్యము = [8]వనితమగు యాకోబు – వంశ మెల్లపు డేలు – కొను నాతఁ డనుంచుఁ దె – ల్పెను దూత మరియతో ॥వచ్చి॥

– పురుషోత్తమ చౌదరి

## 107 ‘నేడు రక్షకుడు మీకు పుట్టియున్నాడు’

రా – సురటి తా – త్రిపుట

ఉదయించినాఁడు – క్రీస్తుఁడు నేఁడు – ఉదయించినాఁడు = విదితయౌ మరియ [9]నందనుఁడై యిమ్మానుయేల్ = [10]సదయుఁడై చెడియున్న [11]పృథివికి – [12]నొదవ [13]సమ్మద మల పిశాచికి – [14]మద మణంగను సాధు జనముల – హృదయముల [15]ముద మెదుగునట్లుగ ॥నుదయించి॥

1. ఏ [16]విభునివలన – నీ జగ మయ్యె – నా విభుఁ డీయిలను = దైవత్వమగు మను – ష్యావతారముఁ దాల్చె = జీవులకు జీవనముపై తగ – దేవుఁడును దా

---

[1]స్త్రీ. [2]ఉలికిపడెను. [3]సాటిలేని. [4]స్త్రీలలో. [5]శీఘ్రముగ. [6]కుమారుఁడు పుట్టెను. [7]వెడల్పైన. [8]స్తుతింపబడదగినది. [9]కుమారుఁడు [10]కృపగలవాఁడు. [11]భూమి. [12]కలుగునట్లు. [13]సంతోషము [14]గర్వము అణగులాగున. [15]సంతోషము పెరుగునట్లు. [16]ప్రభుని.